నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నిజామాబాద్

శనివారం 25 నవంబర్ 2023 | SATURDAY, NOVEMBER 25, 2023 | NIZAMABAD | పేజీలు PAGES : 12





లోపలి పేజీల్లో

## తెలంగాణ కోసం ప్రాణాలను పణంగా పెట్టినం



వివరాలు 12లో

- కుటుంబాలకు ఎన్నో రోజులు దూరంగా ఉన్నాం..
- ఉద్యమంలో లాఠీ దెబ్బలు తిన్నాం..
- బీజేపీ, కాంగ్రెస్ నాయకులెవరూ పట్టించుకోలే..
- కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం సుభిక్షం
- తెలంగాణ ఉద్యమకారుడు సత్యప్రకాశ్

నమస్తే ఇంటర్వ్యూ INTERVIEW

# భస్మాసుర హస్తం

- రైతులు బాగుపడడాన్ని ఓర్చుకోలేక పోతున్న హస్తం పార్టీ
- అందుకే రేవంత్ 'మూడు గంటల కరెంట్' పాట
- 10హెచ్‌పీ మోటర్లు పెట్టాలని కల్లబొల్లి మాటలు
- ధరణి ఎత్తేస్తే మళ్లీ భూ పంచాయితీలు మొదలు
- కాంగ్రెస్‌పై రైతాంగం కన్నెర్ర.. ఓటుతో బుద్ధి చెబుతామని హెచ్చరిక

**స్వరాష్ట్రంలో సాగురంగం** అద్భుతమైన పురోగతి సాధించింది. సీఎం కేసీఆర్ దిశానిర్దేశంలో తెలంగాణ మాగాణి పచ్చబడ్డది. కాంగ్రెస్ పాలనలో ఎక్కడ చూసినా నెర్రెలు బారిన నేలలు.. పడావు పడ్డ భూములు.. ఎడారిని తలపించిన చెరువులు. కాలం కరుణించలేదు. పాలకులు పట్టించుకోలేదు. కరెంట్ కోతలు.. ఎండిన పంటలను చూసి రైతాంగం కుంగిపోయింది. భవిష్యత్తే కానరాని కాంగ్రెస్ పాలనలో అన్నదాతల ఆత్మహత్యల పరంపర నిత్యకృత్యమైంది. పొట్టచేత పట్టుకుని ముంబై వంటి నగరాలకు, ఎడారి దేశాలకు రైతాంగం వలస పోయింది. కానీ, తెలంగాణ రాకతో పరిస్థితి మారింది. కేసీఆర్ సీఎం అయ్యాక సాగురంగం మళ్లీ పట్టాలెక్కింది. చెరువుల పునరుద్ధరణ, ప్రాజెక్టుల నిర్మాణంతో సాగు నీటి చింత తీరింది. విద్యుత్ రంగ ప్రక్షాళనతో 24 గంటల కరెంట్ అందుబాటులోకి వచ్చింది. ధరణి రాకతో భూ పంచాయితీలు దూరమయ్యాయి. నాడు బీళ్లుగా మారిన భూముల్లో నేడు బంగారు పంటలు పండుతున్నాయి. రైతుల ఇండ్లల్లో సిరులు కురిపిస్తున్నాయి. అన్నదాతలు హాయిగా బతుకుతున్న తరుణంలో కాంగ్రెస్ కండ్లలో నిప్పు పోసుకుంటున్నది. 24 గంటల కరెంట్ వృథా అని, మూడు గంటలు చాలని, 10 హెచ్‌పీ మీటర్లు పెట్టుకోవాలని ఊదర గొడుతున్నది. రైతుల భూములకు రక్షణగా నిలిచిన ధరణిని ఎత్తేస్తామని ఊరూరా చాటింపు వేయిస్తున్నది. తమ బతుకులను మళ్లీ ఆగం చేసేందుకు కాంగ్రెస్ చేస్తున్న కుట్రలపై రైతాంగం మండిపడుతున్నది. మూడు గంటల కరెంట్ అని మమ్మల్ని ముంచడానికి వస్తున్న హస్తం పార్టీకి ఓటుతో షాకిస్తామని అన్నదాతలు చెబుతున్నారు. రైతు నేస్తం కేసీఆర్‌కే మా మద్దతు అని స్పష్టంచేస్తున్నారు.

– నమస్తే తెలంగాణ యంత్రాంగం, నవంబర్ 24

## కాంగ్రెస్ వస్తే కరెంట్ కష్టాలే..

- ఎక్కువ ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వమే
- సోషల్ మీడియాలో వచ్చే అబద్ధాలను నమ్మొద్దు
- తెలంగాణ అప్పుడెట్లుండె.. ఇప్పుడెట్లయిందో ఆలోచించాలి
- నిజామాబాద్ అర్బన్, రూరల్‌లో ఎమ్మెల్సీ కవిత ప్రచారం

- లోపలి పేజీల్లో..



యానంపల్లిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

## బీఆర్ఎస్ వెంటే ముస్లింలు

- బాల్కొండలో వేములకు మద్దతు తెలిపిన మైనార్టీలు
- జీవన్‌రెడ్డికే ఓటు వేస్తామన్న జమాతే కమిటీలు
- నందిపేట్‌లో పార్టీలోకి భారీగా చేరికలు
- అర్బన్, బోధన్‌లోనూ ముస్లిముల మద్దతు బీఆర్ఎస్‌కే..

- లోపలి పేజీల్లో..